ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

జాతీయ వార్తలు

తేదీ 26.06.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బీజేపీ సీనియర్ ఎంపీ ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఎన్నికయ్యారు. ఓంబిర్లా మూజువాణీ ఓటుతో స్పీకర్ గా తిరిగి ఎన్నికయ్యారు.
2. టోల్ వసూళ్ళలో గ్లోబల్ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు.
3. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేసును ఈరోజు సుప్రీంకోర్టు విచారిస్తుంది.
4. ప్రపంచవ్యాప్తంగా ఈరోజు మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినాన్ని పాటిస్తున్నారు

------

**LS-SPEAKER**

బీజేపీ సీనియర్ ఎంపీ ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థిగా కె. సురేష్ పోటీకి నిలబడగా ప్రతిపక్షాలు సభలో ఓటింగ్ కోసం ఒత్తిడి చేయకపోవడంతో ఓంబిర్లా మూజువాణీ ఓటుతో స్పీకర్ గా తిరిగి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ , పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బిర్లాను అభినందిస్తూ స్పీకర్ ఆసనం వేదిక వద్ద కు తీసుకెళ్లారు. అంతకుముందు, ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ , ఇతర 12 మంది NDA పక్ష నాయకులు ఓంబిర్లాను స్పీకర్‌గా ఎన్నుకునే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రతిపక్షం వైపు నుండి, శివసేన నాయకుడు అరవింద్ సావంత్,

ఎన్‌సిపికి చెందిన సుప్రియా సూలే (శరద్ పవార్), ఎస్‌పికి చెందిన ఆనంద్ భదౌరియా సురేష్‌కు అనుకూలంగా ప్రతిపాదన ప్రవేశపెట్టారు. ఓంబిర్లాకు అభినందనలు తెలిపిన ప్రధానమంత్రి, రెండవసారి తిరిగి ఎన్నిక కావడం ద్వారా ఆయన ఈనాడు చరిత్ర సృష్టించారని అన్నారు. సభలో వచ్చే ఐదేళ్లలో ఆయన మార్గదర్శకత్వం కోసం తాము ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. పార్లమెంటేరియన్‌గా బిర్లా చేసిన కృషి కొత్త సభ్యులకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన అన్నారు. బిర్లా నాయకత్వంలో గత లోక్‌సభ అనేక మార్గనిర్దేశిత చట్టాలను ఆమోదించిందని నరేంద్రమోదీ అన్నారు.

- ఎన్ ఎస్ డి

**LS WOMEN REPRESENTATION:**

18 వ లోక్సభ తొలి సమావేశాలు ప్రారంభమైన ఈ తరుణంలో దేశంలో వైవిధ్యానికి ప్రతిబింబంగానే కాకుండా మహిళా ప్రతినిధుల సంఖ్య విషయంలో కూడా ఈసారి లోక్సభ ప్రత్యేక సంతరించుకుంది. వివిధ రంగాలు ప్రాంతాలు నేపథ్యాలకు చెందిన 74 మంది మహిళా ప్రతినిధులు 18వ లోక్ సభకు ప్రత్యేకత తెచ్చిపెట్టారు. ప్రజాస్వామ్య సమ్మిళిత స్ఫూర్తితో కూడుకున్న మన జాతికి ఇది నిజమైన ప్రతిబింబమని సీనియర్ నాయకులు అంటున్నారు. 74 మంది మహిళ ప్రతినిధుల వల్ల మన దేశంలో శాసన నిర్ణయాధికారంలో మార్పు వస్తుందని భావిస్తున్నారు. భారతీయ జనతా పార్టీకి 30 మంది మహిళ ప్రతినిధులు ఉండగా కాంగ్రెస్ పార్టీకి 14 మంది సభ్యులు ఉన్నారు. కాంగ్రెస్ తరపున 11 మంది మహిళలు ఈసారి ఎంపీలుగా ఎన్నిక కాగా, సమాజ్వాది పార్టీ నుంచి నలుగురు, డిఎంకె నుంచి ముగ్గురు, జనతాదళ్ యునైటెడ్ లోక్ జనశక్తి పార్టీ నుంచి చెరో ఇద్దరూ ఎంపీలుగా ఎన్నికయ్యారు.

ఎన్ ఎస్ డి

**EVE. LS-OATH:**

18వ లోక్ సభ తొలి సమావేశాల రెండవ రోజున నిన్న అనేకమంది కొత్తగా ఎంపికైన సభ్యులు ప్రమాణం చేశారు. వీరిలో మహారాష్ట్ర నుంచి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సుప్రియా శూలే,

శివసేనాకు చెందిన డాక్టర్ శ్రీకాంత్ షిండే, బిజెపి ఎంపి నారాయణ్ రాణే, పంజాబ్ నుంచి శిరోమణి అకాళిదళ్ కు చెందిన హర్ సిమ్రత్ కౌర్, ఒడిషా నుంచి బిజెపి సభ్యులు సంవిత్ పాత్రా, వైజయంత్ పాండా ప్రమాణం చేసిన వారిలో వున్నారు. అదే విధంగా బిజెపి సభ్యులు రాజస్తాన్ కు చెందిన ఓం బిర్లా, దుష్యంత్ సింగ్, తెలంగాణ నుంచి అరవింద్ ధర్మపురి, తమిళనాడు నుంచి డి.ఎమ్.కె. నాయకులు దయానిధి మారన్, టి.ఆర్.బాలు, కణిమొళి, తెలంగాణ కాంగ్రెస్ సభ్యుడు సురేష్ షట్ కర్, మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

- ఎస్ ఎస్ డి

**PAR-PRALHAD JOSHI**

లోక్‌సభ స్పీకర్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థిని ప్రతిపాదించడంపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు విమర్శించారు. పార్లమెంట్ వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్ పదవిపై చర్చకు సిద్ధంగా ఉందని, అయితే ముందస్తు షరతులు పెట్టడం సరికాదన్నారు. మరో కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ అలియాస్ లల్లన్ సింగ్ ఈ అంశంపై మాట్లాడుతూ ప్రతిపక్షాలు లోక్‌సభ స్పీకర్ పదవిపై ఒత్తిడి రాజకీయాలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. కాగా, స్పీకర్ పదవిపై అధికార, విపక్షాల మధ్య ఎలాంటి చర్చ జరగలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. స్పీకర్ ఎన్నికలు జరుగుతున్నందున, తమ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేశామని చెప్పారు.

ఎస్ ఎస్ డి

## GADKARI-TOLL WORKSHOP

టోల్ వసూళ్ళలో గ్లోబల్ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుందని , ఇది ఎంతో సమర్థవంతమైనది, అనుకూలమైనది అని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ వ్యవహారాల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. కొత్త ఢిల్లీలో నిర్వహించిన భారత్ లో గ్లోబల్ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ వసూళ్ళు అనే అంతర్జాతీయ వర్క్ షాప్ లో నిన్న

గడ్కరీ ప్రసంగించారు. టోల్ చెల్లింపులలో నైతికత, ఆర్థిక ప్రాముఖ్యత ఉండాలని గడ్కరీ నొక్కి చెప్పారు. నాణ్యమైన సేవల ద్వారా ఈ వ్యవస్థలో సమతౌల్యాన్ని సాధించే అవసరాన్ని కూడా ప్రముఖంగా ప్రస్తావించారు. టోల్ వసూళ్ళు సాఫీగా జరగడం కోసం కారు యజమానులు సెలవారీ పాస్ లు తీసుకోవాలని గడ్కరీ కోరారు.

ఎస్ ఎస్ డి

**INTERNATIONAL DRUG DAY**

ప్రపంచవ్యాప్తంగా ఈ రోజు మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినాన్ని పాటిస్తున్నారు. దేశవ్యాప్తంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు అనేక ర్యాలీలు, కార్యక్రమాలు, ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ఇతివృత్తంగా - "సాక్ష్యం స్పష్టంగా ఉంది: నివారణలో కృషిని పెట్టండి" అని ఉంది. డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన కల్పించడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించేందుకు ఈ ఉదయం శ్రీనగర్‌లో 'వాక్ ఫర్ యూత్' కార్యక్రమం జరిగింది. మణిపూర్‌లో ముఖ్యమంత్రి మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినాన్ని పురస్కరించుకుని, మాదక ద్రవ్యాల నివారణ మండలి NCB 'నషా ముక్త్ భారత్ పఖ్వాడా- నశా ముక్త భారత్ 1వ తేదీ'ని కూడా పాటిస్తోంది. జూన్ నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా డ్రగ్స్ ముప్పు, దుష్ప్రభావానికి సంబంధించి ఎన్‌సిబి అనేక కార్యక్రమాలు కార్యకలాపాలను నిర్వహించింది .

ఎస్ ఎస్ డి

**Telangana NHM**

జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి బకాయి ఉన్న 693 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న కొత్త ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాను కలుసుకుని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో చేపట్టిన అనేక

కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో జేపీ నడ్డాకు వివరించారు. తెలంగాణలో ఈ సంవత్సరం జనవరి నుంచి 'ఆయుష్మాన్ భారత్'మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రంలో అమలు చేసినటువంటి పలు కార్యక్రమాలను నడ్డాకు వివరించారు. పట్టణ, పల్లె వాసులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు మొత్తం 5,159 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం అందవలసిన 231.40 కోట్ల రూపాయల రీ ఎంబర్స్ మెంట్ నిధులను కూడా అందజేయవలసిందిగా ముఖ్యమంత్రి జేపీ నడ్డాను అభ్యర్థించారు.

- ఎస్ ఎస్ డి

**SC-KEJRIWAL HEARING**

అక్రమ ద్రవ్య తరలింపు కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పిటిషన్ ను ఈరోజు సుప్రీంకోర్టు విచారిస్తుంది. కిందిస్థాయి ధర్మాసనం మంజూరు చేసిన బెయిల్ ను నిలిపివేయాలని ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని సవాలు చేస్తూ ఈ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టరేటట్ - ఈడీ మార్చి 21వ తేదీన కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయగా లక్ష రూపాయల వ్యక్తిగత పూచీకత్తుపై ఢిల్లీ కోర్టు జూన్ 20వ తేదీన కేజ్రీవాల్ కు బెయిల్ మంజూరు చేసింది. అయితే ఈ బెయిల్ ఉత్తర్వును సవాలు చేస్తూ ఈడీ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసింది. నిన్న ఢిల్లీ హైకోర్టు దీనిని విచారిస్తూ మనీ లాండరింగ్ నిరోధక చట్టానికి సంబంధించి ట్రయల్ కోర్టు కేజ్రీవాల్ విడుదలపై ఎలాంటి షరతులు విధించకూడదని తెలిపింది.

- ఎస్ ఎస్ డి

**BRS Chief Enquiry:**

మణుగూరు, దామరచర్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం, విద్యుత్ కొనుగోలుకై గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు పై ఏర్పాటు చేసిన జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి కమిషన్ విచారణపై స్టే విధించాలని భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కే

చంద్రశేఖర రావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ సంఘం ఏర్పాటును సవాల్ చేస్తూ ఆయన హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. TS Genco ద్వారా మణుగూరు లోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ దామరచర్ల లోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం, చత్తీస్గఢ్ DISCOMS నుంచి విద్యుత్ కొనుగోలు లో బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయాల సవ్యతపై హైకోర్టు జడ్జ్ ఎల్. నరసింహారెడ్డి ఏక సభ్య కమిషన్ ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

- ఎన్ ఎస్ డి

**LS-SPEAKER**

Senior BJP MP Om Birla has again been re-elected as the Lok Sabha Speaker. He was elected with voice vote as the opposition which had fielded Congress MP K. Suresh for the post, did not press for voting in the House. After his election, Prime Minister Narendra Modi, Leader of Opposition Rahul Gandhi and Parliamentary Affairs Minister Kiren Rijiju escorted Mr. Birla to the chair of the Speaker.

Earlier, when the House met this morning, Prime Minister Mr. Modi and 12 other NDA leaders moved the motion to elect Mr. Birla as the Speaker. From the Opposition side, Shiv Sena (UBT) leader Arvind Sawant, Supriya Sule of NCP (Sharad Pawar) and Anand Bhadauria of SP moved the motion in favour of Mr. Suresh.

Congratulating Mr. Birla on his election, the Prime Minister said, history is being made today with the re-election of Mr. Birla for the second time. He said, they look forward to his guidance in the next five years in the House. He said, Mr. Birla's works as Parliamentarian should be an inspiration for the new members. He said, the previous Lok Sabha passed several path-breaking legislations under the leadership of Mr. Birla. He said, conduct of members and their accountability increase faith of people in Parliamentary democracy. Mr. Modi added that the previous Lok Sabha witnessed record productivity of 97 percent under the Chairmanship of Mr. Birla.

**(S/B- Narendra Modi)**

Leader of Opposition Rahul Gandhi also congratulated Mr. Birla saying that this House represents the people's voice. He assured Mr. Birla of opposition support in the

smooth functioning of the House. He said, cooperation happens on the basis of trust, and voices of opposition should be allowed to be raised.

**(S/B- Rahul Gandhi)**

Samajwadi Party leader Akhilesh Yadav expressed confidence that the opposition will get ample time to express their voice. Mr. Yadav said, impartiality is the key characteristics of a Speaker and he hoped that appropriate respect would be given to treasury bench as well as opposition members.

**(S/B- Akhilesh)** TMC MP Sudhip Bandhopadhya raised the issue of suspension of opposition MPs in the 17th Lok Sabha. He said the legislations should be passed in the House with proper discussion.

**PAR-PRALHAD JOSHI**

Union Minister Pralhad Joshi today criticized Congress for giving a candidate for the Lok Sabha speaker post. Talking to the media outside Parliament, the government was ready to have a discussion about the Deputy Speaker post but putting preconditions is not right. **(S/B- Pralhad Joshi)**

Another Union Minister Rajiv Ranjan alias Lallan Singh accused the opposition over the issue saying that they are trying to play pressure politics over Lok Sabha speaker post.

**(S/B- Rajiv Ranjan)**

Meanwhile, Congress President Mallikarjun Kharge said, there has been no discussion between government and opposition over the Speaker post. He said, the election is going to happen, that is why we have filed nomination. Another Congress leader Gaurav Gogoi said, the ruling party needs to change its attitude. He said the ruling party should get the message that the Parliament before 2024 and after 2024, is completely different. **(S/B- Gaurav Gogoi)**

**INTERNATIONAL DRUG DAY**

The world is celebrating International Day Against Drug Abuse and Illicit Trafficking

today. Several rallies, activities and campaigns to raise awareness against drug abuse are being organised across the country. The theme of this year is - "The evidence is clear: invest in prevention". A 'Walk for Youth' was held in Srinagar this morning to address the issue of drug abuse by creating awareness about it. In Manipur, Chief Minister N. Biren Singh flagged off a motorbike rally organised by the state Police to address the issue. To mark International Day against Drug Abuse and Illicit Trafficking, Narcotics Control Bureau- NCB is also observing 'Nasha Mukth Bharat Pakhwada- नशा मुक्त भारत पखवाड़ा' from 12th June to till today across the country. During the Pakhwada, NCB has organised several programs and activities to create awareness amongst the public regarding the ill effect of the Drug Menace. The government has reaffirmed its unwavering commitment to a 'Drug Free India'. The United Nations General Assembly declared 26th June of each year as the "International Day against Drug Abuse and Illicit Trafficking".

**GADKARI-TOLL WORKSHOP**

Minister of Road Transport and Highways, Nitin Gadkari has said that the Global Navigation Satellite System for toll collection will play a pivotal role, being effective, viable, and environmentally sound. He said this while addressing an International Workshop yesterday in New Delhi on Global Navigation Satellite System based electronic toll collection in India. Mr. Gadkari emphasized the moral and economic importance of toll payment, stressing the need for equilibrium in the system through quality services. He stressed that an integrated approach is essential along with a behavioral change to ensure a robust system. He warned against the exploitation of the public and suggested creating monthly passes for car owners to ensure smooth toll collection. Mr. Gadkari expressed concerns over tendencies to circumvent laws and called for a transparent, qualitative, and effective system. He highlighted the necessity of eradicating loopholes in toll collection system. Mr. Gadkari also called for the development of indigenous technology.

**SC-KEJRIWAL HEARING**

The Supreme Court is scheduled to hear Delhi Chief Minister Arvind Kejriwal's plea today challenging a Delhi High Court order which paused the bail granted to him by a lower court. On June 20th, a Delhi court granted bail to Kejriwal, who was arrested on March 21 by the Enforcement Directorate (ED), and ordered his release on a personal bond of 1 lakh rupees. However, ED moved to the Delhi High Court, challenging the bail order. The High Court yesterday in its order said that the trial court did not lay out the conditions for Kejriwal's release under the Prevention of Money Laundering Act (PMLA), under which the Chief Minister was charged. In response, Kejriwal's legal team moved to the apex Court and prayed to overturn the stay on his bail. <><>

**BRS CHIEF-COURT INQUIRY (FOR METRO & MORNING NEWS)**

Bharat Rashtra Samithi (BRS) President and Telangana former chief minister K. Chandrasekhar Rao moved the High Court seeking a direction to stay all proceedings of Justice L. Narasimha Reddy Commission. The commission was set up to inquire into Power Purchase Agreements made by the previous government and construction of thermal power plants at Manuguru and Damaracherla. Mr. Rao has filed a writ petition challenging the constitution of the Commission. The state government constituted the one-man commission with retired High Court judge L. Narasimha Reddy to conduct judicial enquiry into the correctness of decisions taken by the BRS government over power purchase from Chhattisgarh by DISCOMS and construction of Bhadradri Thermal Power Plant at Manuguru and Yadadri Thermal Power Plant at Damaracherla by TS GENCO.

**TELANGANA-NHM DUES (FOR METRO)**

Telangana state government has urged the Centre to release dues over 693 crore rupees under the National Health Mission (NHM). Chief Minister A. Revanth Reddy

called on Union Health Minister JP Nadda in Delhi yesterday and urged him to release 693.13 crore rupees dues to the state under the NHM. An official release later said the Chief Minister informed Mr Nadda during the meeting about various initiatives taken by the state government to improve the health sector. He also briefed the Union Minister that the state government has been implementing the Ayushman Bharat guidelines since January this year in Telangana. A total of 5 thousand 159 Ayushman Health Centers called as Basti Dawakhanas, were set up to extend better health care services to rural and urban people. He also requested to reimburse 231.40 crore rupees dues during the previous year, which the state government spent for the infrastructure and maintenance component, under the NHM.